ప్రజల ఆశీస్సులు,కార్యకర్తల కష్టంతో తెలుగుదేశం ప్రభుత్వం వస్తోంది

----- మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి -----

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని శనివారం ఉదయం నగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ ప్రకాష్ మాట్లాడుతూ చంద్రబాబు నిజాయితీ ముందు ఎవరైనా తలవంచాల్సిందే.. ఎంతటి వారైనా తలవంచాల్సిందే ఏ ఆధారం లేని కేసులో చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేసి.. ఆయన ఆరోగ్యం బాగోలేకున్నా.. పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ రెడ్డి.. ఇది వారికి తాత్కాలిక ఆనందమే జగన్ రెడ్డి జైల్లో పెట్టింది కేవలం చంద్రబాబును కాదు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని.. రాష్ట్ర భవిష్యత్తును వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయడం చేతగాక.. ఏదోవిధంగా అడ్డదారిలో అధికారంలోకి రావాలనే చంద్రబాబు నిర్బంధించారు చంద్రబాబు వస్తున్నారు ప్రజాక్షేత్రం లో వైసీపీ ను మట్టికరిపిస్తారు ఏరోజు అధికారంలో ఉన్నప్పుడు పాలనా వ్యవహారాల్లో తలదూర్చని నా తల్లి లాంటి నారాభువనేశ్వరమ్మ ఈరోజు "నిజం గెలవాలి పేరిట ప్రజల్లోకి వచ్చి చంద్రబాబు అక్రమంగా నిర్బంధించడం గురించి తెలియజేస్తున్నారు ఈ సభలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది ప్రతి బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్ లు తప్పనిసరిగా టెలిగ్రామ్ బాట్ ఉపయోగించి బాబు షూరిటీ - భవిష్యత్ కుగ్యారెంటీకార్యక్రమంలో రిజిస్ట్రేషన్ నమోదు చేపట్టి ప్రతి ఇంటికి మేనిఫెస్టో పథకాలను వివరించాలి 40ఏళ్ల పాటు ఏ మచ్చ లేకుండా తన తండ్రి ముద్దుకృష్ణమ నాయుడు ప్రజలకు సేవలందించారో ఆయనకు ఏ చెడ్డ పేరు తీసుకురాకుండా ప్రజా సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా. నగరి నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం దానిని నెరవేరుస్తా ఒకసారి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటేకనీసం10సంవత్సరాలు పరిపాలిస్తుంది. అలాంటి అరాచకాలు వైసీపీ చేస్తోంది. ప్రజలు వైసీపీ పై అంత విసిగి పోయున్నారు.

అందరి భాగస్వామ్యంతో మండలాన్ని ప్రగతి పథంలో నడిపిద్దాం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : సర్పంచులను అధికారులు గుర్తించడం లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డ సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రతి పథకం అందేలా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష ను సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు సహకరించాలి వరదయ్యపాలెం ఎంపిడిఓ కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పద్మప్రియ, ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్ రెడ్డి పిలుపు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మండలాన్ని ప్రగతి పథంలో నడిపించేలా భాగస్వాములు కావాలని ఎంపీపీ పద్మప్రియ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు వరదయ్యపాలెం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం మండల సర్వ సభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. వరదయ్యపాలెం తాసిల్దార్ గౌరీ శంకర్రావు మాట్లాడుతూ రీ సర్వేకి అందరూ సహకరించాలని కోరారు,ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం సాగు చేసుకోవడానికి భూమి ఇచ్చునున్నట్లయితే,పట్టా ఇచ్చి 20 సంవత్సరాలు అయి ఉంటే,అమ్ముకోవచ్చు కొనుక్కోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు తమతమ శాఖలో జరిగిన ప్రగతి గురించి వివరించారు. పలువురు ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అంబురు సర్పంచ సాయి రెడ్డి అధికారుల తీరుపై మండిపడ్డారు,శిథిలమైన అంబూరు అంగన్ వాడీ భవనం అందు కారణం చేత ప్రభుత్వం నూతన అద్దెభవనం అంగన్ వాడి కేంద్రాన్ని తాత్కాలిక అద్దె భవనం ఏర్పాటు చేయమనిందిలి ఆ కారణం చేత ఐ సి డి సి వారు ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన అద్దె భవనాన్ని ఏర్పాటు చేశారులి అద్దె భవనాన్ని ప్రారంభోత్సవానికి స్థానిక సర్పంచ్ గా నన్ను పిలవకపోవడం ఎంతవరకు న్యాయమని అధికారులపై మండిపడ్డారుముగింపు సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రతి పథకం అందేలా ముఖ్యమంత్రి జగనన్న నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అందరూ సహకారం అందించాలని కోరారు కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, జడ్పిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీలు పద్మావతి, శ్యామలాదేవి,సింగల్ విండో చైర్మన్ హరిబాబు రెడ్డి,ఏవో సుహర్ లత, సరస్వతి ,ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి,విద్యుత్ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం,ఇరిగేషన్ శాఖ బాబు, ఇంచార్జ్ ఏపీఎం భాస్కరయ్య,సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి అర్ డబ్లుయు దేవిక వైద్యాధికారి ఉదయ్ కుమార్ ఉపాధి భాస్కర్ ,హౌసింగ్ ఏఈ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం,కో ఆప్షన్ సభ్యులు సిద్దిక్ సర్పంచులు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష - ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం వేదగిరి వారి పల్లె పంచాయతీ నందు "జగనన్న ఆరోగ్య సురక్ష" చివరి రోజు కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా పాల్గొన్న మహిళా శిశు సంక్షేమ శాఖ రాయల సీమ రీజినల్ చైర్ పర్సన్ శైలజ చరణ్ రెడ్డి , వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి. ఈ కార్యక్రమంలో ,సర్పంచ్ రాజేంద్ర, గుండ్ల పల్లి నరేంద్ర రెడ్డి, పంచాయితీ కార్యదర్శి బేబీ, ఎంపిడిఓ నాగరాజు, జెడ్పీటీసీ సుచిత్ర,ఎంపీటీసీ లోకేశ్వర్ రెడ్డి,డాక్టర్ ప్రవీణ్, కంటి వైద్యులు డాక్టర్ హరిప్రసాద్, ఈవో. పి .ఆర్. డి.కుసుమ కుమారి. ఐసిడిఎస్ నిర్మల , కొణతం చంద్రశేఖర్, వెంకటస్వామి,నరేష్, జనార్దన్ తదితర వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు. శైలజ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిందనీ ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలి అనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్షను సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని, దేశంలోనే ఏ రాష్ట్రము కూడా అవలంబించని నూతన చారిత్రాత్మక కార్యక్రమంగా చరిత్రలో నిలిచిపోతుందని, ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయాలను చేయడం ఒక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికికి మాత్రమే చెల్లిందని ఆమె కొనియాడారు. ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యానికి పెద్దపీట వేసి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని గర్భస్థ శిశువు నుండి కాటికి కాపలా కాసిన ముసలి వారి వరకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలియజేశారు. మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఉచిత వైద్య పరీక్షలు, సీనియర్ వైద్యుల నుండి ఉచిత సంప్రదింపులు, ఉచిత మందులు పంపిణీ చేపట్టి 100% నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష అని అన్నారు. జడ్పిటిసి సుచిత్ర మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కంటికి వెలుగని ఆమె తెలిపారు .ఎంపీటీసీ లోకేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఎంపీడీవో నాగరాజు గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన డాక్టర్లకి ఏఎన్ఎం లకి ఆశా వర్కర్లకి సచివాలయ సిబ్బందికి మరియు గ్రామ వాలంటీర్లకు వార్డు మెంబర్లకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవా దాలు తెలిపారు. అటు పిమ్మట శిబిరాన్ని పూర్తిగా సందర్శించి, పరిశీలించి కళ్ల అద్దాలను వృద్ధులకు అందించారు ఐసిడిఎస్ నిర్వహించిన స్టాల్స్ ని పరిశీలించి సంపూర్ణ పోషణ గురించి ప్రజలకు వివరించారు.

పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణం లో జరిగిన ఈ రక్తదాన శిబిరాన్ని రాజగోపాల్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా డిఎస్పి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడం అన్నారు. ఎంతోమంది ప్రమాదాలు జరిగినప్పుడు సరైన సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని అన్నారు. రక్తదానం వంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను డిఎస్పి అభినందించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు,బ్రహ్మ నాయుడు తో పాటు పలువురు పోలీసులు కూడా రక్తదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారు, ఈ కార్యక్రమం లో మధుబాబు,తడ శ్రీనివాసులు రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రదోష ఉత్సవ మూర్తుల పంచలోహ విగ్రహాలను అందచేసిన మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజా పుత్తూరు లోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రదోష నంది మరియు ప్రదోష ఉత్సవ మూర్తుల పంచ లోహ విగ్రహాలను శనివారం అందచేశారు. నగరిలోని మంత్రి నివాసంలో పుత్తూరులోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వారి ఆలయానికి సుమారు 2.50 లక్షల రూపాయలు. విలువ చేసే పంచలోహ విగ్రహాలను

ఆలయ పాలకమండలి చైర్మన్, సభ్యులకు అందచేశారు. శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రదోష నంది మరియు ప్రదోష ఉత్సవ మూర్తుల విగ్రహాలు ఇవ్వడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణమనాయుడి కుంట ప్రారంభోత్సవానికి సిద్దం చేయండి

---- కమిషనర్ హరిత ----

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో కృష్ణమనాయుడు కుంట ఆధునికరణ పనులను పూర్తి చేసి నవంబర్ 15 లోపు ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి నగరంలో నిర్మాణంలో వున్న కృష్ణమనాయుడు కుంట పనులను, అదేవిధంగా చెన్నారెడ్డి కాలనీ గుండా ఇస్కాన్ రోడ్డును కలుపుతూ నిర్మిస్తున్న రహదారిని, జబ్బార్ లే అవుట్ వద్ద రోడ్ నిర్మాణ పనులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ శనివారం పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీలో అతి పురాతన కృష్ణమనాయుడు కుంట పూర్తి స్థాయిలో శిధిలావస్థలో వుండగా స్థానిక ప్రజలు గడవ గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఎమ్మెల్యే సూచనలతో కౌన్సిల్ ఆమోదంతో పురాతన కట్టడాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో కృష్ణమనాయుడు కుంటను ఆధునికరించడం జరుగుతున్నదన్నారు. అతి కొద్ది రోజుల్లోనే అన్ని పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తామని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా చెన్నారెడ్డి కాలనీ గుండా ఇస్కాన్ రోడ్డును కలుపుతూ నిర్మిస్తున్న రహదారి పనులు పూర్తి అయితే ప్రజలకి కనెక్టవిటి రహదారి అందుబాటులోకి వస్తుందని, రహదారికి ఇరు వైపులా ప్రహరి గోడలు నిర్మిస్తున్నామని, త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జబ్బార్ లే అవుట్ రోడ్డు పనులను పరిశీలించిన అనంతరం కమిషనర్ హరిత మాట్లాడుతూ తిలక్ రోడ్డు వైపు గుండా జబ్బార్ లే అవుట్ వైపుగా మల్లయ్యగుంట ప్రాంతం వైపుగా రోడ్డును నిర్మిస్తున్నామని, ఇక తారు వేయడం ప్రారంభిస్తున్నామని, ఈ రోడ్డు పూర్తి అయితే చుట్టు ప్రక్కల అన్ని ప్రాంతాల వారికి అనుకూలంగా ఈ రహదారి అందుబాటులోకి రావడం జరుగుతుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. కమిషనర్ వెంట తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, డిఈ శ్రావణి పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

---- హెచ్ఎం, టీచర్లకు డీఈఓ సూచన ----

విశాలాంధ్ర - గూడూరు : విద్యార్థుల చదువుపట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యా శాఖాధికారి శేఖర్ తెలిపారు. గూడూరు పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశా లలో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అద్వర్యంలో డివిజన్ స్థాయి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి అన్నీ మండలాల నుండి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమీక్షకు హాజరైన డీఈఓ శేఖర్ మాట్లాడుతూ ఆరో తరగతిలో చేరిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంలేదన్నారు. వారు బాగా చదవడంలేదని వదిలేస్తున్నారన్నారు. అప్పుడు చదవకపోతే ఇప్పుడు చదవలేరా మీరెలా నిర్ణయిస్తారంటూ ఆయన సభాముఖంగా ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ప్రధానోపాధ్యాయులు కూడా తరగతి గదులను పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదివేందుకు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఉప విద్యాశాఖాధికారి శివప్రకాష్ రెడ్డి, సీఎంఓ సురేష్, ఎంఈఓ సనత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్ స్పెక్టర్ల పనితీరుపై ఎమ్మెల్యే అసహనం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ల పనితీరు ఆశించిన మేరకు లేదని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు అసహనం వ్యక్తం చేశారు. శనివారం గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్‌లో పట్టణ పరిధిలోని వార్డు సచివాలయాల సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాదరావు మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది అంకితభావంతో ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సూచించారు. అదేవిధంగా శానిటరీ ఇన్స్పెక్టర్లు పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శానిటరీ ఇన్స్పెక్టర్లు టైమింగ్ విషయంలో మరింత శ్రద్ధ తీసుకోవా లన్నారు. లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ సీని యర్ నాయకులు బత్తిని విజయ్ కుమార్, పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు పఠాన్ అజీజ్ ఖాన్, అన్నం మురళి, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కుప్పం నారాయణరెడ్డి భౌతిక గాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నారాయణవనం : నారాయణవనం మండలం సముదాయం గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకుడు కుప్పం నారాయణరెడ్డి (85) అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం ఉదయం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అతని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని వరామర్శించరు. నారాయణరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. సర్పంచ్ సుబ్రహ్మణ్య రెడ్డి, సచివాలయ కన్వీనర్ నాదముని రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ హేమచంద్ర రెడ్డి, వైకాపా నాయకులు,తదితరులు సంతాపం తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం

సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీ, రాస్తారోకో

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా శనివారం ఏ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం, ధర్నా కార్యక్రమాలను నిర్వహించారు. గూడూరు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీ గాంధీ బొమ్మ, హాస్పిటల్ రోడ్డు, ముత్యాల పేట మీదుగా, టవర్ క్లాక్ సెంటర్ కి చేరుకొని మానవహారం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చక పోవడంతో, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీ సాక్షిగా కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్, కార్మికులకు పెద్ద తేడా ఏముందని అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించారని గుర్తుచేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపల ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. హామీని నిలబెట్టుకొని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఇకనైనా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 19, 20 తేదీల్లో జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ముందు వంట, వార్పు కార్యక్రమం డిసెంబర్ 9, 10 తేదీల్లో నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. హ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. గోపీనాథ్, గూడూరు పట్టణ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్షులు బివి. రమణయ్య, కార్యదర్శి ఎస్.సురేష్, మున్సిపల్ జిల్లా కమిటీ సభ్యులుపెంచలప్రసాద్, మురళి, రాఘవయ్య, కార్యదర్శి దారా కోటేశ్వరరావు, కమిటి సభ్యులు మణి, శాంతి వర్ధన్ ఆనందు, శీను, పోలిపాటి పెంచలయ్య, మహేష్, శ్రామిక మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బట్టా ప్రభావతి, సంపూర్ణమ్మ, కమిటి సభ్యులు పద్మమ్మ, సుబ్బమ్మ, పెంచలమ్మ, పోలమ్మ, శ్రీ లక్ష్మి, వరలక్ష్మి, నారాయణమ్మ, పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎంసీఏ, ఎంబీఏ కోర్సులలో ఏది బెటర్ ఆప్షన్ .... ?

ఈ రెండు ప్రొఫెషనల్ కోర్సులలో ఏ కోర్సుకు మంచి అవకాశాలు ఉన్నాయి

- ఆర్ సి ఆర్ బిజినెస్ స్కూల్ కాలేజ్ డైరెక్టర్ వి.రవికుమార్ చౌదరి విశ్లేషణాత్మక వివరణ

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్రంలోని డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న ఎంతోమంది విద్యార్థులు ఏ కోర్స్ వైపు ఉన్నత అవకాశాలు ఉన్నాయనే అంశంపై పూర్తిస్థాయి అవగాహన రాహిత్యంతో తికమక పడుతూ ఉంటారని ఆర్ సి ఆర్ బిజినెస్ స్కూల్ డైరెక్టర్ వి.రవికుమార్ చౌదరి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొఫెషనల్ కోర్సులలో ఎంసీఏ, ఎంబీఏ కోర్సులలో ఏది బెటర్ అనే అంశంపై రవికుమార్ చౌదరి "విశాలాంధ్ర "తో మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉన్నత ఆశయంతో డిగ్రీని పూర్తిచేసుకుని ఏ కోర్సులో చేరితే ఉన్నత అవకాశాలు ఉంటాయని సందిగ్ధంలో ఎక్కువమంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. డిగ్రీ పూర్తి అయిన తర్వాత ఐసెట్ ద్వారా ఎంబీఏ లేదా ఎంసీఏ లలో ప్రవేశం పొందచ్చని వెల్లడించారు. ఇప్పటికే చాలామంది ఎంబీఏ, ఎంసీఏ లలో ఏ కోర్సులో చేరాలో తెలియక తికమక పడుతూ ఊగిసలాడే ధోరణిలో ఉన్నారని అన్నారు. ఈ కోర్సులలో ఏ కోర్సులో చేరితే మంచి భవిష్యత్తు ఉంటుంది, ఎవరికి ఏ కోర్సు సరిపోతుంది, దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఐసెట్ 2 విడత కౌన్సిలింగ్ నోటిఫికేషన్ వెలువడుతున్న నేపథ్యంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల స్వరూపం అవకాశాలు భవిష్యత్తు తదితర అంశాలపై ఆయన " విశాలాంధ్ర "తో ప్రత్యేక కథనంలో వెల్లడించారు. కోర్సుల ఎంపిక ఎలా ....?మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ (ఎంసీఏ) అనేవి ఉన్నత విద్యా పరంగా విద్యార్థులకు అందుబాటులో ఉన్న రెండు ప్రముఖమైన ప్రొఫెషనల్ కోర్సులు. ఈ రెండు కోర్సులు కార్పొరేట్ రంగంలో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందించే ఉన్నత విద్యా కోర్సులు ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ఏది మంచి కోర్సు, ఎందుకు మంచిది, అనేది నిపుణులు కూడా స్పష్టంగా సమాధానం చెప్పలేని ప్రశ్న ఇది. ఎందుకంటే ఈ రెండు కోర్సులలో ఒకదానికొకటి విభిన్నమైనవి. ఒకరు అడ్మినిస్ట్రేషన్ రంగంలో మాస్టర్స్, ఇంకొకరు కంప్యూటర్ అప్లికేషన్లు రంగంలో దిట్ట. కావున ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో దేనికి ఓటేయాలో నిర్ణయించుకోవాల్సింది విద్యార్థులే. మీ లక్ష్యాలు స్వభావం వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని కోర్సు ఎంచుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన వెల్లడించారు. డిగ్రీలో ఏ సబ్జెక్టు తీసుకున్న ఎంబీఏ కోర్సులో చేరవచ్చు. అదే ఎంసీఏ కోర్సులో చేరాలంటే ఇంటర్మీడియట్ లో మ్యాథమెటిక్స్ ఒక ప్రత్యేకమైన సబ్జెక్టుగా చదివి ఉండాలి. రెండు కోర్సులలో ఏ కోర్సు చేసిన రాణించగలము అనే నమ్మకం, విద్యార్థులకు ఉన్నవాళ్లు ఆ కోర్స్ ఎంపిక, ఎంపిక చేసుకున్న కాలేజీ, ఉద్యోగం స్వభావం, కంపెనీలు, వివిధ స్కిల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ నైపుణ్యాలు, స్వీయ లక్ష్యం ఆధారంగా దీని వైపు మొగ్గు చూపాలో నిర్ణయించువచ్చు. యువతను ఆకర్షిస్తున్న క్రేజీ కోర్సులలో ఎంబీఏ ముందు వరుసలో ఉంటుంది. కంపెనీల నిర్వహణకు అవసరమైన మానవ వనరులను అందించడం ఈ కోర్సు ప్రధాన లక్ష్యం. కార్పొరేట్ రంగంలో కీలక బాధ్యతలు నిర్వహణ చూస్తున్న బిజినెస్ మేనేజర్లు, సీఈవోలు ఎక్కువ మంది ఎంబీఏ కోర్సు చేసిన వాళ్లే. కార్పొరేట్ కెరియర్ సొంతం చేసుకోవాలనుకునే వాళ్ళు ఎంబీఏ కోర్సు చేరడం ఎంతో ఉత్తమం. చివరగా ఏ విభాగంలో రాణించాలనుకున్న కెరీర్ పరంగా ఎదగాలనుకున్న స్కిల్స్ ను పెంచుకోవడం, కమ్యూనికేషన్ స్కిల్స్ ని, లాంగ్వేజ్ స్కిల్స్ ని పెంచుకోవడం ముఖ్యమని విద్యార్థులు గుర్తించాలన్నారు.

అనుబంధ ఆలయాలకు మహర్దశ

అనుబంధ దేవాలయులు జీర్ణోధారణ పనులు వేగవంతం : ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దక్షిణ కైలాస క్షేత్రంలో వెలిసి ఉన్న పురాణ ప్రసిద్ధమైన పురాతన ఆల యాలకు మహర్దశ పట్టించే విధంగా పురాతన ఆలయాలకు జీర్ణోదరణ పనులు వేగవంతం చేసినట్లు శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానముకు అనుబంధ దేవాలయులు జీర్ణోధారణ పనులను దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధం దేవాలయమైన ఈటిసి సెంటర్, ఊరందూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయాలను జీర్ణోధారణ పనులను ఛైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ దక్షిణ కైలాస క్షేత్రంలో వెలిసి ఉన్న పురాణ ప్రసిద్ధమైన పురాతన ఆలయాలకు మహర్దశ పట్టించే విధంగా పనులు చేపడుతున్నామన్నారు. ఈ మేరకు ఛైర్మన్ వివిధ ప్రాంతాల్లోని అనుబంధ ఆలయాలకు మహా కుంభాభిషేకం నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ టి సి కేంద్రంలోని నాటి కాళహస్తి రాజుల హయాంలో నిర్మించిన పురాతన శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ఊరందూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి జీర్ణ ధారణ పనులును పరిశీలించారు. ఈ కార్తీకమాసం లోపల అన్ని పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారుల ఆదేశించారు. అదేవిధంగా ప్రతి దేవాలయమును భక్తుల కోసం ఆధ్యాత్మికంగా వాతావరణంలో తీర్చిదిద్దంగా విధంగా ఉండేలా చర్యలు చేపట్టారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ వేణుగోపాల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, ఆలయ పూజారి జనార్ధన్ శర్మ, స్థానిక ప్రముఖులు పసల కుమారస్వామి, కాంట్రాక్టర్ తేజ, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో పనిగంటలు రీషెడ్యూల్ చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో పరిధిలో పనిచేస్తున్న డ్రైవర్ల పనిగంటలను రీషె డ్యూల్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. యాజమాన్యం ఒత్తిళ్లు, పనిభారం వల్ల డ్రైవర్లు శారీరకంగా, మానసికంగానూ అలిసిపోతూ హఠాత్మరణాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న నిరంకుశ తీరుకు వ్యతిరేకంగా సీఐటీయూ నాయకులు శనివారం స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ... శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో సరైన పని విధానం అమల్లో లేదన్నారు. డ్రైవర్ల కొరత కారణంగా పని భారం ఎక్కువవుతుందని వాపోయారు. యాజ మాన్యం ఒత్తిళ్లు, పని భారం కారణంగా డ్రైవర్లు బీపీ, షుగర్ వ్యాధుల బారినపడుతూ గుండెపోటు, పక్షవాతం, కిడ్నీ సమస్యలు వచ్చి మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు ధనరాజ్, రాంబాబు మరణం ఇందుకు నిలువెత్తు సాక్ష్యాలని చెప్పారు. శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో పాత పనిగంటలు, పాత కిలోమీటర్లనే లెక్కిస్తున్నారని, అధికారులు సర్వే చేసి రీషెడ్యూల్ చేయాలని సూచిం చారు. సాధారణ సెలవులే కాకుండా అత్యవసర సెలవులు సైతం మంజూరు చేసి డ్రైవర్లపై మానసిక ఒత్తిడి తగ్గించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డీఏ బిల్లుల చెల్లింపుకు చొరవ చూపాలన్నారు. మరణించిన డ్రైవర్ల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండు చేశారు. ఇకనైనా శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో యాజమాన్యం తీరుమారకుంటే ఉద్యమం తప్పదని హెచ్చ రించారు. అనంతరం పట్టణంలో ఇటీవల మృతి చెందిన డ్రైవర్ రాంబాబు కుటుంబాన్ని పరామర్శిం చారు. ఆయన కుటుంబానికి అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, వెలివేంద్రం తదితరులు పాల్గొన్నారు.

'మహిళల హక్కులు-రాజకీయ రంగ ప్రవేశం'పై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహిళలకు ఏ విధంగా తమ హక్కులు పొందాలో, మహిళల రాజకీయ రంగ ప్రవేశం పై మహిళా సర్పంచుల విధులు పలు అంశాలపై శ్రీకాళహస్తి పట్టణ సమీపంలోని కాసాగార్డన్ విస్తరణ శిక్షణా కేంద్రం వద్ద నిర్వహించిన శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ శిక్షణా తరగతులకు రాయలసీమ జిల్లాల నుంచి 30 మంది మహిళా సర్పంచులు పాల్గొన్నారు. ఈ తరగతులు ఈనెల 25, 26, 27 తేదీల్లో "షి ఈజ్ ఎ చేంజ్ మేకర్" అనే కార్యక్రమం ద్వారా మూడు రోజులు శిక్షణ తరగతులను నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ సారధ్యంలో రాష్ట్ర హెచ్ ఆర్ డి ఐ ఆర్ సి సహకారంతో నిర్వహించారు. మహిళా సర్పంచులు 30 మందిని సెలెక్ట్ చేసి (కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ఫర్ ఉమెన్ సర్పంచ్ ఆఫ్ (గ్రామపంచాయతీ) ఆ ట్రైనింగ్ ప్రోగ్రాంలో మహిళలు రాజకీయ ప్రవేశం, మహిళా సాధికారత్వం ,మహిళల హక్కులు సర్పంచ్ విధులు బాధ్యతలు, పిల్లల యొక్క ప్రాథమిక హక్కులు, లింగ సమానత్వం ,పబ్లిక్ రిలేషన్స్, సమాజంలో ప్రస్తుతం జరిగిన న్యాయపరమైన విషయాలు మహిళల కోసం ప్రత్యేకంగా పథకాలు, బడ్జెట్ అంశాలు, ఆత్మవిశ్వాసం మనోధైర్యం ఇలాంటి పలు అంశాలుపైన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా కార్వేటి నగర్ మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ కరుణశ్రీ మాట్లాడుతూ ...మహిళా సాధికారత, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం చూపించిన చొరవ చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. మహి ళలకు 33శాతం బిల్లు ఆమోదించడంతో మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. మహిళలకు గౌరవం ఉంటే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో. జెండర్ గాప్ అండ్ పబ్లిక్ పోలసీ సబ్జెక్ట్ మీరా, జగదీశ్వరి, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ మంజుల, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్వీ యూనివర్సిటీ ప్రభాకరన్, వసుధ రెడ్డి, ఏవో ఏ పి హెచ్ఆర్డిఐ శివ శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కోత...రైతుకు వాత

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు తొమ్మిది గంటల విద్యుత్ అందిస్తున్నామని మాటలతో ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం మాట తప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ రైతు కార్య దర్శి భాస్కర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓ వైపు ముదురుతున్న ఎండలు.. మరోవైపు విద్యుత్ సరఫరా ఏడు గంటలు.. దీంతో పంటలు ఎక్కడికక్కడ ఎండుతున్నాయి. ఎడాపెడా కోసేస్తున్న విద్యుత్ కోతలకు ఆరుతడి పంటలు ఎండుముఖం పడుతున్నాయి. రాత్రింబవళ్లు శ్రమించి పంటలు సాగు చేస్తే.. ఏదో అంతోఇంతో ఆదాయం వస్తుందని ఆశిస్తే.. అధికారులు.. ప్రజాప్రతినిధులు తమ జీవితాలతో ఆటాడుకుంటు న్నారని దుయ్యపట్టారు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి ఏడు గంటల విద్యుత్ సరఫరా అందకపోవడంపై మండిపడుతు న్నారు. వర్షాధారంతో పండించే పంటలు కొన్ని మాత్రమే విద్యుత్తు మోటార్ల క్రింద పండించే పంటలు వాణిజ్య పంటలు ఎక్కువ శాతం పండిస్తారు అన్నారు ప్రభుత్వం ఏడు గంటలు విద్యుత్ అందిస్తున్నా మని రైతులకు కలబులు మాట లు చెప్పిన పాలకులు నేడు విద్యుత్ శాఖ అధికా రులు 7 గంటలు మాత్రమే విద్యుత్ అందిస్తున్నారు విద్యుత్ శాఖ అధికారులు సాంకేతిక కారణా లతో అదనంగా మరో గంటన్నర విద్యుత్తు నిలుగుదల చేయడంతో వాణిజ్య పంటలు పండిస్తున్న రైతులు ఆందోళనకు గురవుతు న్నారని విమర్శి ంచారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో శీతాకాలంలో వేసిన తలపించే విధంగా ఎండలు తీవ్రత ఎక్కువగా ఉందని రైతులు ఆగ్రహం చెందుతున్నారు. విద్యుత్ కోతలతో నీరు అందక పంటలు ఎండుతుండడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. మండలంలో వ్యవసాయ రైతులు సాగు చేసిన విద్యుత్ మో టార్ల క్రింద ముందస్తుగా వరి, వేరుశనగ, నువ్వులు, అరటి, నిమ్మ, మిరప, టమాట, వంగ, పూల తదితర పంటలు సాగు చేస్తున్నారు విద్యుత్ కోతలతో ఎండుదశకు చేరుకున్నాయి. దీంతో విద్యుత్ శాఖ పై



రైతులు ఆగ్రహం వ్యక్తం చే స్తున్నారు. వాణిజ్య, ఉద్యాన పంటలకు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థి తులు లేవని రైతులు ఆందోళన పడుతున్నారు. విద్యుత్ కోతలతో రైతుల ఇబ్బందులు.. ఎదుర్కొం టున్నారు పంటలకు నీరందించలేక అవస్థలు పడుతున్నారు, సాగుకు పగటిపూట 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామన్న ప్రభుత్వ హామీ అమలు కావటం లేదు. విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. కొద్దిరోజుల్లో చేతికందే పంటకు.. నీరందించలేకపో తున్నా మని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరి దశలో పంటలకు సరిగా నీరు పెట్టకపోతే దిగుబడి తగ్గిపోతుందని వాపోతున్నారు. మండలం లోని విద్యుత్ శాఖ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు రైతులకు ఇబ్బంది కరంగ మారిందని విమర్శిస్తున్నారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి మండల విద్యుత్ శాఖ పై చర్యలు తీసుకుని రైతులకు మేలు చేకూరే విధంగా స్పందించాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర- చిత్తూరు: పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా శనివారం పోలీసు కుటుంబాలకు హెల్త్ చెకప్ క్యాంపు , రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ప్రారంభించారు. అపోలో ఆసుపత్రి డాక్టర్లు , లయన్స్ క్లబ్, చిత్తూరు వారి ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీస్, హెూమ్ గార్డ్స్, పదవీ విరమణ చేసిన సిబ్బందికి వారి యొక్క కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, ఇందులో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఈసారి అపోలో డాక్టర్లచే పోలీసు సిబ్బంది, విశ్రాంత సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కొరకు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితులు ఉంటాయని, విధి నిర్వహణలో వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించి, ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, ధ్యానం చేయాలని సూచించారు. అనంతరం చిత్తూరు లయన్స్ క్లబ్ జిల్లా వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ల పర్యవేక్షణలో పోలీసులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏఎస్పీలు డిఎస్పీలు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మండల సచివాలయాల కన్వీనర్‌గా రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: మండలం పట్టణం లో అందరికీ సుపరిచితుడు మండలంలోని పిచ్చి గుండ్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ యువ నాయకుడు రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి విధేయుడుగా ఉంటూ వారు చెప్పిన పనులను నిజాయితీగా పూర్తిచేసి ఎన్నో మన్ననలను వారి నుండి పొందుతూ 2019 సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో ఉన్న యువకులను సమన్వయం చేసుకొని పార్టీ గెలుపే లక్ష్యంగా ఎంతో కృషిచేసి మంత్రి ఎంపి ప్రశంసలు అందుకోవడం జరిగింది. అందులో భాగంగా విధేయతకు పట్టం కట్టే విధంగా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి కి సచివాలయాల గృహ సారుదులు గృహ కన్వీనర్లకు మండల సచివాలయ కన్వీనర్‌గా నియమించడం జరిగింది. యువ నాయకుడు రాజశేఖర్ రెడ్డికి మండల ంలోని ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి జానపద కళల చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన మంత్రి ఎంపీకి ధన్యవా దాలు తెలుపుతూ వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శక్తికి మించి పనిచేయడం జరుగుతుందన్నారు మండలంలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని ముఖ్యంగా గృహ సారుదులు గృహ కన్వీనర్లు సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.

మహెూన్నత ఆదర్శనీయులు ఆదికవి వాల్మీకి మహర్షి

--- వల్లేటి భానుకుమార్‌రెడ్డి ---

విశాలాంధ్ర - రామచంద్రాపురం : శ్రీరాముని దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయం చేసిన మ హెూన్నత ఆదర్శనీయులు ఆదికవి వాల్మీకి మహర్షి అని వైఎస్ఆర్సిపి నాయకులు కొల్లేటి భాను కుమార్ రెడ్డి అన్నారు శనివారం మం డ లంలోని సి.రామాపురంలో విరుపాక్షమ్మ ఆలయం వద్ద శ్రీ వాల్మీకి బోయ సేవా సంఘం ఆధ్వ ర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయ కులు వల్లేటి భాను కుమార్ రెడ్డి, సర్పంచ్ కె సుబ్రహ్మణ్యం రెడ్డి తనయులు కె పవన్ కుమార్ రెడ్డిలు పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు రుషులవుతారు అని అలాంటి మహనీయులు మన వాల్మీకి మహర్షి యని వారి జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ముఖ్యంగా యువత మహర్శ వాల్మీకి స్ఫూర్తిగా తీసుకొని తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిది ద్దుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్య క్షుడు సదుం శోభన్ బాబు ఉపాధ్యక్షుడు సదుం రెడ్డెప్ప కార్యదర్శి తలారి షణ్ముగం, కోశాధికారి మండల బాలాజీ,గౌరవ సలహాదారు లు తలారి బాలయ్య,సదుం నాగరాజు, మండలశంకర్ మండల కృష్ణయ్య, సరళ,గుర్రమ్మ,బుజ్జమ్మ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను పట్టణంలోని ముడప సర్కిల్ నందు రిటైర్డ్ డి.ఎస్.పి సుకుమార్ నేతృత్వంలో వాల్మీకి పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మండల వైసిపి అధ్యక్షులు కొత్తపల్లి జంగారెడ్డి పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది వాల్మీకి పోరాట సమితి ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల్ని ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం ముడప సర్కిల్ నుండి గోకుల్ సర్కిల్ వరకు వాల్మీకి మహర్షి చిత్రపటమును అనేకమంది వాల్మీకుల సమక్షంలో బళ్లారి డ్రమ్స్ నడుమ ఊరేగింపు చేయడం జరిగింది అనంతరం పట్టణంలో నిరుపేదలకు జయంతి సంద ర్భంగా ఉచిత అన్నదానం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా రిటైర్డ్ డిఎస్పి సుకుమార్ మాటా డుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని ప్రజలకు అంకితం చేయడం జరిగిందని ఆయన రాసిన రామాయణం నేటికీ ఎందరో స్మరించుకొని ముందుకు వెళుతున్నారు అలాంటి మహనీయుడి జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ జయంతి సందర్భంగా మండలం పట్టణంలో ఉన్న వాల్మీకులకు ఏ కష్టం ఉన్న నేను తోడు ఉంటానని అంతేగాక ఏ వాల్మీకుడు పేదరికంతో గాని వారు చేసిన పంటల వల్ల నష్టపోయిన గాని ఆత్మహత్యలకు పాల్పడకుండా తన వంతు సహాయంగా 50 వేల రూపాయలు ఇబ్బందుల్లో ఉన్న వాల్మీకి కుటుం బాలకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు అదేవిధంగా వాల్మీకులను ఎస్టీల్లో చేర్చా లని ఎన్నో ఏళ్ల కలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సాకారం చేయడం జరుగు తుందని తెలియజేశారు వాల్మీకులంతా వైసీపీకి అండగా ఉండాలని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ కుమార్ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు అద్దాల నాగరాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాబోవు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

----- జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి -----

విశాలాంధ్ర -చిత్తూరు: రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాల యంలో జిల్లా పోలీ సులతో ఆయన సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రా పర్టీ నేరస్తులు పాత నేరస్తుల పై గట్టి నిఘా ఉంచాలన్నారు . సైబర్ క్రైమ్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విజి బుల్ పోలీసింగ్ పెంచే విధంగా ప్రజలతో సామరస్యంగా, సఖ్యతతో చట్టం పై గౌరవం పెంపొం దేటట్లు మెలగాలన్నారు ఎర్ర చందనం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణ నేరస్తులపై ఉక్కుపాదం మోపి పి.డి. యాక్ట్ లు ప్రయో గించాలన్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించా లన్నారు. రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ క్రైమ్ మీటింగ్ లో పలువురు అదనపు ఎస్పీలు డిఎస్పీలో సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లం రాజేంద్రప్రసాద్, బండి చలపతి

విశాలాంధ్ర -చిత్తూరు : విశాఖ ఉక్కు ఆత్మగౌరవాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లం రాజేంద్రప్రసాద్, బండి చలపతి లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. శనివారం చిత్తూరు లోని పలు విద్యాసంస్థలలో నవంబర్ 8 తేదీన జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ప్రచార సదస్సులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి ,యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకుండా జరుగుతున్న ఆత్మగౌరవ పోరాటం నవంబర్ 8 నాటికి 1000 రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ప్రత్యక్ష ఆందో ళనలకు పిలుపునిచ్చామన్నారు. లాభాలు వస్తున్నా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఇనుప గనులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయాలనే ప్రయత్నాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు కేటాయింపు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8వ తేదీ న రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు జిల్లాలోని విద్యార్థినీ, విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, మేధావులు,ప్రజలు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్,గోవర్ధన్, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త మృతితో కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని గుట్టూరు తాండా పంచాయితీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త త్యాగరాజునాయక్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందడం జరిగింది విషయం తెలుసుకున్న తెలుగుదే శం పార్టీ మం డల అధ్యక్షుడు ఆనంద రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్య క్షుడు మున స్వామిలు అక్కడికి చేరుకుని మృతదేహానికి నివాళులు అర్పించారు అనం తరం మృతుని కుటుంబ సభ్యులను పరామ ర్శిం చి పదివేల రూపాయల నగ దును వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ పంచాయతీ ఇం చార్జీ మునేంద్రనాయక్, కృష్ణా నాయక్, సైరాజ్ నాయక్, మరియు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ ఆధ్వర్యంలో కార్వేటినగరం పట్టణానికి చెం దిన భూపతిరాజు కుటుంబ సభ్యులు శనివారం శ్రీవేణుగోపాల స్వా మి ఆలయంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆల యం లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనం తరం టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయాలనే ఔదార్యం కలిగిన దాతలు ముం దుకొచ్చి వేణు గోపాలస్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకొని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి ఆదర్శ పురుషుడు

విశాలాంధ్ర - పలమనేరు: వాల్మీకి జయంతి సందర్భంగా పలమ నేరు బైపాస్ రోడ్డులో ఉండే వాల్మీకి దేవాలయం వద్ద అభిషేకం అన్న దానంతో పాటు కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఉద్యో గ సంఘం అధ్యక్షులు గురు మూర్తి, కార్యదర్శులు వెంకటేష్, రిటైర్డ్ పోలీస్,శంకర్,శ్రీని వాసులు ,ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి, గంగవరంఎంపీటీసీబాలుఅలేఖ్య,వాల్మీకియువత పాల్గొన్నారు.

10 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర -సదుం : సదుం మండలంలో 10 సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. వైద్య అధికా రులు ఇచ్చిన సమాచారం మేరకు మొత్తం 3602 మందికి వివిధ వైద్య సేవలు అందించారు. 1975 మందికి రక్త పరీక్షలు చేశారు. చిన్న పిల్లలు 222 మంది, హైపర్ టెన్షన్ తో బాధ పడేవారు 560, డయాబెటీస్ తో బాధ పడే వారు 549, హైపర్ టెన్షన్ డయాబెటీస్ తో బాధ పడే వారు 398, కంటి పరీక్షలు చేసుకున్నవారు 649, గర్భవతులు 35, బాలింతలు 33 మంది వైద్య సేవలు అందుకు న్నారు. 62 మందిని ఆరోగ్య శ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ కి రెఫెర్ చేశా రు. ప్రజల ఇంటి వద్దే వైద్య సేవలు అందించే ఉద్దేశ్యంతో మొదలు పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను విజయవంతం చేసేందుకు సహకరించిన పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు,సదుం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి గారికి, ఎంపీపీ ఎల్లప్ప కి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి, పంచాయతీ సెక్రటరీలకు, సదుం సి హెచ్ సి మరియు చెరుకువారిపల్లె పి హెచ్ సి వైద్యులకు మండల వైద్య సిబ్బందికి, సదుం మండల ప్రజా ప్రతినిధులకు, వాలంటీర్స్ కు, సచి వాలయ కన్వీనర్లకు, గృహ సారథులకు, వైఎస్సార్సిపి నాయకులకు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదములు.

ఎంఎస్ ఈసీ సభ్యులు అవగాహన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని స్థానిక వెలుగు కార్యాల యంలో ఎంఎస్ ఈసి సభ్యులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామ అధికార పునరుద్ధరణ కు సంబ ంధించి సంఘ మిత్రులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జరగవలసిన కార్యక్రమాలు అర్హతలు హక్కుల ప్రణాళిక ,జీవనో పాదుల ప్రణాళిక, ప్రభుత్వ ఆస్తులు సేవలు మరియు వనరుల అభి వృద్ధి ప్రణాళిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక పైన ట్రైనింగ్ ఇవ్వాల న్నారు. ఈ క్రమంలో గ్రామస్థాయిలో జరిగే సభలలో వీటి గురించి చర్చించడం జరగాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఈవోపీఆర్డి పురుషోత్తం, డిపిఎం ఐబి వెంకటేష్, ఏపిఎం కవిత, సీసీలు దేవపుత్ర,కళావతి పాల్గొన్నారు.

సిరిగిరిపల్లెలో నిత్యం పూజలు అందుకుంటున్న గంగమ్మ తల్లి

విశాలాంధ్ర-గుడిపల్లి: గుడిపల్లి మండల పరిధిలోని సిరిగిరిపల్లి గ్రామంలోసుమారు నూరు కుటుంబాలు నివాసం ఉండగా ప్రతి శనివారం ఒక కుటుంబం అమ్మవారికి పూజలు నిర్వహించి గ్రామ ంలోని పెద్దలకు చిన్నలకు ప్రసాదం అందజేయడం జరుగుతుంది. పూజారి ఎం. మునిరాజు మాట్లాడుతూ గ్రామంలో కొన్ని వందల సంవత్సరాల నుండి ఈ సంప్రదాయం వస్తుందని ప్రతి శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం మరియు భజన బృందంచే అమ్మవారి కీర్తనలను పాడడం జరుగుతుందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో నారాయణప్ప,సత్యానా రాయణ, పెద్దన్న,సూరప్ప,కోదండప్ప,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సదుంలో ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర - సదుం : సదుంలో శనివా రం వాల్మీకి జయంతి నీ ఘనంగా నిర్వ హించారు. వాల్మీకి వీధి లోని వాల్మీకి ఆలయంలో ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు ఆనంతరం ప్రతేక పూజలు నిర్వహించారు ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ వాల్మీకి మ హర్షి గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. వాల్మీకి మహర్షి రామా యణ మహా కావ్యాన్ని రచించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయాడన్నారు. మానవతా విలువల్లో ఆయనకు సాటి ఎవరూ లేరని చెప్పారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్ది రెడ్డి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్ర పటాన్ని ట్రాక్టర్ లో ఉంచి గ్రామంలో ఉంచి ఊరేగించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని స్థానిక జడ్పీ హైస్కూల్ నందు పనిచేస్తున్న ఎస్ రామకృష్ణ 52 సంవత్సరాలు ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా పని చేసేవాడు జడ్పీ హైస్కూల్ నందు మంచి పేరు సంపాదించుకున్నాడు మండలంలోని అధికారుల నుంచి కూడా ప్రశంసలు పొందాడు మండలంలో రాజకీయ నాయకులు కూడా మంచి వారు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు రామకృష్ణ అని చెప్పేవారు శనివారం ఉదయం గుండెపోటుతో మరణించిన నాడు అనే వార్త వినగానే మండలంలో విద్యార్థినీ విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు అతని స్నేహితులు మంచివారు మృతి చెందాడని అంత్యక్రియలకు హాజరయ్యారు.

సిపిఎం ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయండి

ప్రజా ప్రణాళికను విడుదల చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

విశాలాంధ్ర - పలమనేరు: అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా రక్షణ బేరి కార్యక్రమం జరుగుతున్నదని దీన్ని జయప్రదం చేయాలని సిపిఎం ప్రజా ప్రణాళికను శనివారం పలమనేరు సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజారక్షణ భేరి జయప్రదం చేయడానికి జిల్లాలో నవంబర్ 4 న బస్ జాతా వస్తున్నదని ఘనంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు ప్రజలందరినీ కలవరపరుస్తున్నాయి. ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరిస్తారని ఎదురు చూసే కన్నా మన బ్రతుకు లను రాష్ట్ర భవిష్యత్తును సక్రమంగా నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాసిపిఎంనాయకులు ఓబులురాజు,గిరిధర్‌గుప్తా,భువనేశ్వరి, నాయ కులు ఈశ్వరయ్య,అంజి, ధనలక్ష్మి సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు మండలంలోని జగమర్ల పంచా యతీల పరిధిలోని దేవలంపేట (ఎస్టీ కాలనీ) జగమర్ల గంగవరం మండలంలోని గాంధీనగర్లలో మాజీ మంత్రివర్యులుఎన్ అమరనాథ్ రెడ్డి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనం తరం కూర్మాయి పంచాయతీ పరిధిలోని జల్లిపేట ముడివారిపల్లి కూ ర్మాయి, ఫకీర్ పల్లిలలో ఈ కార్యక్రమం జరిగింది. జగమర్లలో నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గాంధీనగర్ అటవీ ప్రాంతం మీదుగా జగమర్ల దేవలం పేట వరకు ప్రజల కోరిక మేరకు రోడ్డును అభివృద్ధి చేశానని దాంతోపాటు మౌలిక సదుపా యాల కల్పనకు కృషి చేశానని మీరు అడిగిన అభివృద్ధి చేశాను కాబట్టి ఈ దఫా ఎన్నికలలో తనను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని గ్రామస్తు లను అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో ఆయన కుమారుడు ప్రసేన్ రెడ్డితో పాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు నాగ రాజు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గణేష్, నాయ కులు జగదీష్ నాయుడు, పెద్దబ్బ,చంద్రప్ప,ధనంజయరెడ్డి,నాగరాజు,గిరి,రామచంద్రనాయుడు, వెంకటమునిరెడ్డి,రామ్మూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహాప్రస్థానం వాహనాలు వితరణ

విశాలాంధ్ర- చిత్తూరు: మృతదేహాలను తరలించే రెండు మహాప్ర స్థానం వాహనాలను ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి శనివారం చిత్తూరు లైన్స్‌క్లబ్‌కు ఉచితంగా అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేద సామాన్య కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ఆ మృతదేహాలను స్మశాన వాటికకు తరలించడం ఖర్చుతో కూడుకున్నదని, దీని దృష్టిలో ఉంచుకొని వారికి ఆర్థిక భారం పడకూ డదన్న ఉద్దేశంతో ఈ వాహనాలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. దీన్ని తాము మహాభాగ్యంగా భావిస్తున్నట్టు చెప్పారు. అలాగే గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు రెండేసి చొప్పున ఉచిత ఫ్రీజర్ బాక్స్ లను కూడా అందుబాటులో ఉంచా మన్నారు. వీటిని ఉపయోగించుకునే వారు ఎలాంటి రుసుము చెల్లించలా అవస రం లేదన్నారు. డ్రైవర్ జీతం, డీజిల్, అన్ని కూడా తామే భరిస్తామని విజ యానంద రెడ్డి పేర్కొన్నారు. మహాప్రస్థానం వాహనాలు ఫ్రీజర్లు ఉచితంగా కావలసిన వాళ్ళు 9440558 378, ,9849960994 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వురు కార్పొరేటర్లు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

జగనన్న పాల వెల్లువ అభివృద్ధికి కలిసిరండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: పాడి రైతుల అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకొచ్చిన పాలవెల్లువ పథకం అభివృ ద్ధికి మహిళలు సహకరించాలని ఎంపీడీవో మోహన మురళీ అన్నారు. శనివారం మం డల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో పాలవెల్లువ కార్యక్ర మంపై శిక్షణా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ పాడి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలవెల్లువ కార్యక్ర మాన్ని నిర్వహిస్తోందని, అందులో ప్రతి మహిళా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసే పాల కేంద్రాలకు అత్యధికంగా పాలను సరఫరా చేయాల్సిన అవసరం మహిళపైనే ఉందన్నారు. పాల ఉత్పత్తిని పెంచేందుకు ప్రభు త్వం రుణ సౌకర్యం కల్పిస్తుం దన్నారు. జగనన్న పాలవెల్లు వను విజ యవంతం చేయ డానికి వలం టీర్లు, సంఘమిత్రలు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ, ఏపీఎం విజయ కుమార్, పశు వైద్యాధికారి హేమాద్రి, ఈవో పీఎస్ మణి పలువురు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్వే నెం. 10/P, కనమనపల్లి విలేజ్, గుడుపల్లి మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, వద్ద గల కలర్ మైన్సు M/s జై గ్రానైట్స్‌చే విస్తీర్ణం 3.240 హెక్టార్లలో కలర్ గ్రానైట్ మైన్సను అభివృద్ధి చేయబడుచున్నది. రాష్ట్ర ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటి (SEIAA) ఆర్డర్ నెం. SEIAA/AP/CTR-606/2015 తేది 08.02.2016చే పర్యావరణ క్లియరెన్స్ ఇవ్వబడినది.

సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాలుష్య నియంత్రణ సంస్థలో లభించును.

సం/- M/s జై గ్రానైట్స్

బాల్య వివాహాల నిర్మూలనకు సమన్వయంతో పనిచేయాలి

---- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ ----

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను నియంత్రించేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావ్ తెలిపారు. శనివారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో బాల్య వివాహాల నియంత్రణపై జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివా సులు అధ్యక్షతన ఐసిడిఎస్, ఇతర సంబం ధిత శాఖలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావ్ మాట్లాడుతూ బాలల సంరక్షణకు బాల్య వివాహాల నియంత్రణకు బాలల హక్కుల కమిషన్ కృషి చేస్తోందని, దాదాపుగా 14 సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛంధ సంస్థల సహకా రంతో పాటు ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసుకుని ముందుకు వెళ్ళడం ద్వారా బాల్య వివాహాలను అరి కట్టేందుకు సులువవుతుందన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థలోని మహిళా పోలీస్ సేవలను పూర్తిగా వినియోగించుకుని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాల్య వివాహాలు చేయడం వల్ల జరుగు నష్టాలు, చేసిన వారి పై చట్టపరంగా తీసుకునే చర్యలు, తదితర అంశాల పై పూర్తిగా అవగాహన కల్పించడం ప్రధానం అని ఈ దిశగా అందరూ కలసి పనిచేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూబాల్య వివాహాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలి పారు. బాల్య వివాహాల అరికట్టుటకు ఏర్పాటు చేసిన చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మం డల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఈ కార్యక్రమాలకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను సంబంధిత శాఖల వారీగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాల నియంత్రణపై జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ, మండలలో సచివాలయాల స్థాయిలో నవంబర్ 1 నుండి అవగాహన కార్యక్రమా లను చేపట్టాలని తెలిపారు. 2030 నాటికి సున్నా శాతం బాల్య వివాహాలు నమోదు దిశగా చర్యలు చేపట్టాల న్నారు. బాల్య వివాహాల పరంగా మన జిల్లా 6వ స్థానంలో ఉందని తెలిపారు. జిల్లాలో బంగారుపాలెం, కుప్పం, బైరెడ్డిపల్లి, వి.కోట, పలమనేరు, కుప్పంలలో, దీనితో పాటు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రాంతాలలో బాల్య వివాహాలు ఎక్కువ శాతం నమోదవుతు న్నాయని, ఆ ప్రాంతాలలో ఈ చట్టం పై అవగాహన కల్పిస్తే బాల్య వివాహాలను అరికట్ట వచ్చునని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రదేశాలలో అక్షరాశ్యత పెంచడం, చదువుకున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా కూడా కొంత వరకు అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి,దిశా డిఎస్పిబాబు ప్రసాద్ ,ఐసిడిఎస్ పిడి నాగశైలజ డిఆర్డిఏ, మెప్మా పీడీలు తులసి, రాధమ్మ సాం ఘిక సంక్షేమ శాఖ అధి కారి రాజ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి చిన్నారెడ్డి, చిత్తూరు, పలమనేరు ఆర్డీఓ లు చిన్నయ్య, మనోజ్ కుమార్ రెడ్డి జిల్లా నైపుణ్యా బివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్, చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్, తహసిల్దార్లు, ఐసిడిఎస్ సిడిపి వోలు మహిళా పోలీసులు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడైన బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ జె.యం.ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్, తిరుపతి బ్రాంచ్ వారి బ్రాంచ్ మేనేజర్ సూచనలమేరకు ఇచ్చిన టోగట్టా ప్రకారం చిత్తూరు జిల్లా, నగరి మండలం, డోర్ నెం.1-218, యం.కొత్తూరు గ్రామం, నగరి మండలం, చిత్తూరు జిల్లాలో కాపురముండు కూలిజీవనం జ్ఞానశేఖర్ అరూరు, తండ్రి కొల్లపురి.ఎ కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్స్ నెం. 381/2002. ఇంటి నుండి నగరికి బస్సులో వెళ్లుతుండగా స్థిరాస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్ దారిపోయినవి. సదరు డాక్యుమెంట్స్ ఎంత వెతికినను దొరకలేదు. సదరు డాక్యుమెంట్స్‌ద్వారా జ్ఞానశేఖర్ అరూరు ఈ క్రింది షెడ్యూలుపై నకలు పత్రము ద్వారా లోన్ మంజూరు చేయుటలో ఎవ్వరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలోగా మీకు గల అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తెలియపరచవలసినది. లేని ఎడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోను మంజూరు చేయబడును.

షెడ్యూలు : చిత్తూరు జిల్లా, చిత్తూరు రి.డి., నగరి సబ్.డి., నగరి మండలం, నెం.95, ముంగాడు గ్రూపు, యం.కొత్తూరు రెసిడెన్షియల్ ఏరియాలోని ఇంటి నెం. 1-218గా గల ఎ.సి.సి.ఇళ్ళు వగైరాలకు వివరములు, ఉత్తరం : ఆదెమ్మగారి ఇళ్ళు, దక్షిణం : యస్.హరి గారి ఇళ్ళు, తూర్పు : కె.ఆర్.శ్రీనివాసులు నాయుడు గారి జాగా, పడమర: వీధి, ఈమధ్య జాగాకు గల కొలతలు తూ-ప: 83అ॥లు, ఉ-ద: 22అ॥లు, వెరసి 1826చ॥అ॥, సదరు జాగాలో $22\times11\frac{1}{2}$= 253 చ॥అ॥లలో కట్టియుండు ఎ.సి.సి. సిమెంటు రేకులు గల ఇళ్ళు.

నగరం సునీల్ కుమార్, అడ్వకేట్, తిరుపతి.

శ్రీవారి సేవలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర - తిరుమల : ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ శనివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి టీటీడీ జెఈవో వీరబ్రహ్మం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందించారు .తిరుచా నూరులో....అదేవిధంగా, తిరు చానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కు టీటీడీ జెఈవో వీరబ్రహ్మం సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డిఎల్‌వో వీర్రాజు, డెప్యూటీఈవోలు గోవిందరాజన్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అందుబాటులో టీటీడీ డైరీలు, క్యాలెండర్లు

విశాలాంధ్ర - తిరుమల : టీటీడీ ముద్రించిన 2024వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతిలోని అన్ని టీటీడీ పుస్తక విక్రయశాలల్లో భక్తులు కొనుగోలు చేసేందుకు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా,నవఝుర్ఫ్రుఖుఖుఎం.ఖజూ.హ్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా 12 పేజీల క్యాలెండర్లు, డైరీలు, టేబుల్ టాప్ క్యాలెండర్లను భక్తులు కొనుగోలు చేయవచ్చు.ధరల వివరాలు.12 పేజీల క్యాలెండర్ - రూ.130/-, డైరీ(డీలక్స్) రూ.150/-, డైరీ(చిన్న)రూ.120/-, టేబుల్ టాప్ క్యాలెండర్ రూ.75/-, 6 పేజీల క్యాలెండర్ రూ.450/- , శ్రీ వేంకటేశ్వరస్వామి పెద్ద క్యాలెండర్ రూ.20/-, శ్రీవారు మరియు శ్రీ పద్మావతి అమ్మవారి క్యాలెండర్ రూ.15/-, శ్రీ పద్మావతి పెద్ద క్యాలెండర్ రూ.20/-, తెలుగు పంచాంగం క్యాలెండర్ రూ.30/ బయటి ప్రాంతాల్లో..చెన్నైలోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాలు, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో క్యాలెండర్లు, డైరీలు విక్రయాల కోసం అందుబాటులో ఉన్నాయి.

ఫ్లిప్కార్ట్ అగ్రహారంలో దీపావళి షాపోత్సావం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: ఫ్లిప్కార్ట్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవ్ అక్టోబర్ 25 నుండి నవంబర్ 12 వరకూ మొత్తం 26 స్టోర్‌లలో ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్‌లోఅందుబాటులో ఉంటుందని పిఆర్‌ఓ మహేష్ తెలిపారు. 'బోలో ఫైదే కి బోలి' అనే ట్యాగ్‌లైన్‌తో తమ ట్యాగ్‌లైన్‌కు అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్‌లో అతిపెద్ద డీల్‌లను అందిస్తుందన్నారు. ఈ సంవత్సరం, గృహ, వంటగది ఉపకరణాలు, బహుమతి, పండుగ అలంకరణ వస్తువులు వంటి కొత్తగా ప్రారంభించబడిన కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించింది. పండుగ ఉల్లాసాన్ని మరింత పెంచేందుకు, రోజువారీ ఫ్లాష్ డీల్‌లు ఫ్లాన్ చేసినట్టు వెల్లడించారు. ఇందులో బ్రాండ్‌లు సభ్యులకు 2 కిలోల చక్కెర, అదనంగా, కిరాణా సభ్యులు లక్కీ డ్రా ఆఫర్‌లో భాగంగా సరికొత్త మహీంద్రా థార్, మొబైల్ ఫోన్‌లు, బంగారం, వెండి నాణేలతో సహా అద్భుతమైన బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ఛానెల్‌లో పండుగ స్పెషల్ డీల్స్, ఫ్లాష్ డీల్స్, పాకెట్ ఫ్రెండ్లీ డీల్స్, బ్లాక్ బస్టర్ డీల్స్, మరిన్నింటి వంటి ఆకర్షణీయమైన ఆఫర్‌ల ద్వారా వివిధ ప్రయోజనాలను పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరం

విశాలాంధ్ర- ఓజిలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని పలువురు ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు గ్రద్ద గుంట పాఠశాల ఆవరణంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు ,బల హీన వర్గాల ప్రజలు ఏ ఒక్కరు కూడా ఆరోగ్య సమస్యలతో బాధపడ కూడదని మన సీఎం తెలియజేస్తున్నారని అందువలనే బ్రహ్మాండమైన ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేదని వారు పేర్కొన్నారు .ఎంపీడీవో రజనీకాంత్, నెమల్లపూడి ప్రసాద్, మండల అధ్యక్షులు పాదర్తి హరి నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దానియాల్, వైద్యులు ,వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్వో శివ రామసుబ్బయ్య ,వైసిపి నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, జడ్పిటిసి గుంట మడుగు రవీంద్ర రాజు, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి రేణుక, బల్లి సుధాకర్, ఏక సిరి బాలకృష్ణ, ప్రజలు, గ్రామ వార్డు వాలంటీర్లు , సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాళెపమ్మ ఆలయంలో చోరీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పొయ్య పంచాయతీ కొమ్మనుగుంట గ్రామ సమీపంలో ఉన్న పాళెపమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు శనివారం వెలుగు చూసింది. శరన్నవరాత్రులు సందర్భంగా ఆలయంలో పెయింటింగ్స్ పనులు చేపట్టారు. మరుదినం ఆలయ పూజారి గర్భగుడిలోకి పోయి అమ్మవారి పూజలు నిర్వహించడానికి వెళ్లారు. పూజారికి అమ్మవారి చైను, తాళిబొట్టు కనబడకపోవడంతో గ్రామ పెద్దలకు తెలియజేశారు. చోరీకి గురైన బంగారం విలువ సు మారు రూ.20వేలు ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ ఆల యంలో గతంలో కూడా రెండుసార్లు దొంగతనాలు జరిగినట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. పోలీసులు ఇప్పటికైనా స్పందించి ఈ దొంగ తనాలపైనిఘాపెట్టిదొంగలనుపట్టుకోవాలనిగ్రామస్తులకోరుతున్నారు. ఈచోరీపై పోలీసులకు గ్రామస్తులు ఎటువంటి ఫిర్యాదు చేయలేదు.

ప్రసవం కోసం వెళ్లి తల్లి బిడ్డ మృతి



విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుచానూరు కొత్త వీధి లో నివాసముంటున్న రవి కుమార్ రెడ్డి హంస వేణి దంపతుల రెండవ కుమార్తె లీలావతి (29) ఈనెల 21న పురిటి నొప్పులతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి కథకు మేరకు వైద్యురాలి నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ మృతిచెందని ఆరోపించారు.మరుసటి రోజు 22న ఓ ఆడపిల్లకు జన్మనిచ్చి కొద్దిసేపటికి తల్లి బిడ్డ మృతి చెందినట్లు తెలిపారు.తమకు జరిగిన అన్యాయం వేరెవరికి జరగకూడదని ఆలస్యంగా తిరుచానూరు పోలీస్ స్టేషన్లో 27న ఫిర్యాదు చేశారు. పెరుమోళ్లపల్లికి చెందిన చరణ్ రెడ్డితో సంవత్సరం క్రితమే వివాహం జరిగిందన్నారు. భర్త చరణ్ రెడ్డి తిరుపతి రైల్వే స్టేషన్ లో స్టేషన్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుచానూరు సిఐ తెలిపారు.

ఒకరికి జీవితాన్ని ఇవ్వటమే కాదు

వారి ముఖంలో చిరునవ్వుని చూద్దాం: ఎస్పీ

- పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు-2023 పురస్కరించుకుని రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -తిరుపతి : స్వచ్ఛందంగా పోలీసులు ప్రజలు విద్యార్థులు పాత్రికేయ మిత్రులు భాగస్వాములై రక్తదానం చేసి పోలీస్ అమరవీరులకు సంఘీభావం.ప్రజల శాంతిభద్రత విషయంలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత.రక్తదాతల నుండి 787 యూనిట్ల రక్తం సేకరణ.నీ రక్తం ఇంకొకరికి ప్రాణాన్ని నిలబెడుతుంది..ఒకరికి జీవితాన్ని ఇవ్వటమే కాదు కొన ఊపిరితో ఉన్న వారి ముఖంలో చిరునవ్వుని చూద్దామన్న జిల్లా ఎస్పీపి.పరమేశ్వర రెడ్డి ,పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు-2023 లను పురస్కరించుకుని శనివారం నాడు తనపల్లి క్రాస్ దగ్గర ఫ్లైఓవర్ దక్షిణం వైపున ఉన్న రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి .,ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నిర్వహించారు.జిల్లా ఎస్పీపి.పరమేశ్వర రెడ్డి ,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్వయంగా ఆయన కూడా రక్తదానం చేసి, పోలీస్ అమరవీరుల త్యాగాలకు సంఘీ భావం తెలుపుతూ జిల్లా పోలీసులకు ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలిచారు.స్థానిక ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు మరియు పోలీసులు అశేషంగా రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేసి అమరులైన పోలీసుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ సంఘీభావాన్ని వ్యక్తపరిచారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సరిహద్దుల రక్షణలో సైన్యం ఎంత ముఖ్యమైన పాత్ర పోషి స్తుందో, అంతకంటే ఎక్కువగా అంతర్గత శత్రువులైన తీవ్రవా దము, అసాంఘిక శక్తులు నుండి శాంతి భద్రతలను పరిరక్షిం చుకుంటూ ప్రజలను కాపాడటంలో పోలీసు బలగాలు ఎంతో ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నది.అన్ని దానములో కన్న రక్త దానము చాలా గొప్పదని, ఈ మధ్య కాలము లో కొన్ని కారణాల వల్ల ప్రాణాంతకమైన వ్యాదుల వలన మరియు రోడ్డు ప్రమాదాలతో ఎందరో అభాగ్యులు ప్రాణాలను కోల్పోతున్నారు. మన జిల్లాలో కూడా ఇలాంటి ఘటనలు చాలా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆపత్కాలంలో ఉన్నవారికి ఈ రక్తదాన శిబిరాలలో సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించి తద్వారా బాధితులకు సకాలంలో రక్తం అందే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా వారికి మరో జన్మ ఇచ్చినట్లు అవుతుందన్నారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి పోలీసులు ప్రజలు విద్యార్థులం దరూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొనడం ఆనందదాయకమని వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.ఈ ఒక్క రోజే జిల్లా హెడ్ క్వార్టర్ నందు 500 పైచిలుకు రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ల యందు కూడా రక్తదాన శిబిరాలను ప్రారంభించామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 787 యూనిట్ల రక్తాన్ని దానం చేసారు.నిజ జీవితంలో పోలీస్ వారు నిరంతరము శ్రమతో కూడిన విధులను నిర్వర్తిస్తున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు కూడా పోలీసు వారికి సహకరించాలని అన్నారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలు అందజేసి వారిని అభినందిం చారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్త దాతలు మాట్లాడుతూ ఇటువంటి మహత్తర కార్యంలో మేము భాగస్వాములు అయినం దుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే అహర్నిశలు సమాజ భద్రతే ధ్యేయంగా పనిచేసి అమరులైన పోలీసులను ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ, సమాజంలో అవసరమైన రోగులకు సకాలంలో రక్తాన్ని అందించాలనే సదుద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ శాఖకు, తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుకుం టున్నామన్నారు.

టాస్క్ ఫోర్సులో ఘనంగా వాల్మీకి జయంతి



విశాలాంధ్ర -తిరుపతి : కపిలతీర్థం సమీపంలోని ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సులో వాల్మీకి జయంతి వేడుక లు ఘనంగా జరిగాయి. వాల్మీకి చిత్రపటానికి టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి నివాళులర్పించారు. ఆయనతో పాటు డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు, సీఐ శ్రీనివాసులు, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ మోహన్ నాయక్ తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఎస్పీ మాట్లాడుతూ పక్షులను వేటాడే వ్యక్తి రుషిగా మారాడని తెలి పారు. తన చుట్టూ పుట్ట పెరుగుతున్నా లెక్క చేయక, తపస్సు చేసి వాల్మీకిగా పేరు పొందారని తెలిపారు. కృషి ఉంటే మనుషులు రుషుల వుతారని నిరూపించారని అన్నారు. ఆదికావ్యమైన రామా యణాన్ని రచించారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో జీవితంలో విజయాలు సాధించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొని వాల్మీకి అంజలి ఘటించారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధి నందు వాల్మీకి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరై అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. తదుపరి ఆనంద్ అన్న కార్యక్రమం ప్రారంభించి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు బుల్లెట్ జై శ్యామ్, బోయ సంగం నాయకులు ధన, మధు, నవీన్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

రాస్ కార్యాలయంలో వేడుకగా దసరా పూజలు



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని రాస్ కార్యాల యంలో శనివారం దసరా పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా సీనియర్ మేనేజర్ హరికృష్ణ విచ్చేశారు. ఈ పూజల్లో పాల్గొన్న పొదుపు సంఘాల క్లస్టర్ల లీడర్ లందరికీ పసుపు, కుంకుమ, ప్రసాదా లను అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ లీడర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంటపాత్రలు పంపిణీ

విశాలాంధ్ర- వరదయ్యపాలెం: వరదయ్యపాళెం మండలంలోని ప్రాథమిక 59, ప్రాథమికోన్నత 4, ఉన్నత పాఠశాలలు 6, మొత్తం 69 పాఠశాలలకు మధ్యాహ్న భోజన తయారీకి జగనన్న గోరు ముద్ద పథకం క్రింద నాణ్యమైన స్టీల్ వంట పాత్రలను ప్రభుత్వం అందజేసినది. 69 పాఠశాలలకు మంజూరైన వంటపాత్రలను ఎంపీపీ శ్రీమతి పద్మ ప్రియ దామోదరరెడ్డి జెడ్.పి.టి.సి.శ్రీ వెంకటేష్ మంజూరైన వంట పాత్రలను ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేస్తూ వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకొనునట్లు ప్రధానోపాధ్యాయులు పరిశీలించాలన్నారు. ప్రతి పాఠశాలకు వడయింపు గిన్నెలు, గెరిటెలు, అన్నం తయారీ పెద్ద పాత్రలు మంజూరైనట్లు మరియు మండల మొత్తానికి రూ.6. 13 లక్షలు విలువ చేసే వంట పాత్రలు సరఫరా అయినట్లు ఎం.ఈ .ఓ జి. సరస్వ తి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ .ఓ -2 శ్రీ. జి. గున్న య్య, సంతవేలూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మాధ వయ్య , ఇన్ ఛార్జ్ హెచ్ వరదయ్య పాలెం రుద్రయ్యగారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు సురే ఖా, శశి కుమార్, రమణా రెడ్డి, శ్రీధర్‌రావు , సి.ఆర్ పిలు మరియు ఎం.ఈ .ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

సీఐ అజయ్ కుమార్‌పై చర్యలు తీసుకోండి

శ్రీకాళహస్తి గ్రామీణ పోలీస్ స్టేషన్ వద్ద టీడీపీ ధర్నా

ఎస్పీ హామీతో శాంతించిన తమ్ముళ్లు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి గ్రామీణ సీఐ అజయ్ కుమార్ పై శాఖా పరంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. శ్రీకాళహస్తి గ్రామీణ సీఐ అజయ్ కుమార్ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం గ్రామీణ పోలీస్ స్టేషన్ వద్ద సుమారు నాలుగు గంటల పాటు ధర్నా నిర్వహించారు. సీఐ అజయ్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించి నందుకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇటీవల 'సైకో పోవాలి' నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరులో స్థానికులతో కలసి టీడీపీ శ్రేణులు నిరసన చేశారన్నారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ అజయ్‌కుమార్ తన సిబ్బందితో కమ్మకొత్తూరుకు వెళ్లి నిరసన చేసిన వారిని చితక బాదారన్నారు. నిరసనతో సంబంధం లేకుండా కమ్మకొత్తూరుకు చెందిన చెంచయ్యనాయుడు అనే వృద్ధుడు చెత్త కాల్చుతుంటే అతనిని కూడా సీఐ అజయ్ కుమార్ చితక బాదడంతో పాటు బూట్ల కాళ్లతో తన్నారన్నారు. వృద్ధాప్యంలో ఉన్న చెంచయ్యనాయుడు లేవలేక కూర్చుని సీఐ అజయ్ కుమార్ కు సమాధానం చెప్పినందుకు ఆయన మరింత రెచ్చి పోయి బూతులు తిట్టడంతో పాటు ఆ వృద్ధుని విపరీతంగా కొట్టారన్నారు. అంతేగాకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేస్తే అంతు చూస్తానని కమ్మకొత్తూరు గ్రామస్థులను సీఐఅజయ్ కుమార్ బెదిరించారన్నారు. కమ్మకొత్తూరు సంఘటన గురించి తాను సీఐ అజయ్ కుమార్ ను అడిగినందుకు తనను కూడా చెప్పలేని విధంగా పరుష పదజాలంతో దూషించారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. రాజకీయ పార్టీల నేతలు తనను ఏమీ చేయలేరని సీఐ అజయ్ కుమార్ సవాల్ విసిరారన్నారు. పోలీస్ స్టేషన్ వద్దనే తాను ఉంటానని... వచ్చి ఏం పీకుతావో అని సీఐ అజయ్ కుమార్ సవాల్ విసరడంతో తాము ఇక్కడకు వచ్చామ న్నారు. ఆయనకు ధైర్యం ఉంటే పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చి తాము ఏం పీకుతామో చూడాలన్నారు. సీఐ అజయ్ కుమార్ పోలీసు యూనిఫాం వేసుకుని వైసీపీ కార్యకర్తలా పని చేస్తున్నాడని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. అజయ్ కుమార్ చర్యలు తీసుకునే వరకు తాము ఇక్కడ నుంచి కదలమని భీష్మించుకున్నారు. టీడీపీ శ్రేణులు చేపట్టిన ధర్నా తీవ్రతరం కావడంతో శ్రీకాళహస్తి డీయస్పీ భీమారావు, సీఐలు మల్లిఖార్జున, విక్రమ్, అంజూయాదవ్ తో పాటు ఎస్ఐలు. పోలీసులు పెద్ద సంఖ్యలో గ్రామీణ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. వీరంతా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో చర్చిం చారు. అయినా ఆయన ధర్నా విరమణకు అంగీకరించలేదు. తమకు తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి హామీ ఇస్తే ధర్నా విరమిస్తామన్నారు. దీంతోపోలీసులుఈవిషయం ఎస్పీదృష్టికితీసుకెళ్లారు. ఎస్పీపరమేశ్వరరెడ్డి వెంటనే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో ఫోన్ లో మాట ్లాడారు. కమ్మకొత్తూరులో జరిగిన సంఘటనతో పాటు మరికొన్ని సంఘట నలపై విచారణ జరిపి సీఐ అజయ్ కుమార్ పై శాఖాపరమైన చర్య లు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో టీడీపీ శ్రేణులు ఆందో ళన విరమించారు. ఈ ధర్నాలో టీడీపీ నేతలు రంగినేని చెంచయ్య నాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, రావిళ్ల మునిరాజా నాయుడు, చక్రాల ఉష, కాసరం రమేష్, వజ్రం కిషోర్, సుబ్బయ్య, రేణుకమ్మతో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సేవలు అభినందనీయం : చిల్లీస్ అంజి

- శాలువా పుష్పగుచ్చాలతో అంజిని సత్కరించిన ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమరవీరుల గొప్పతనాన్ని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తో పాటు ఈస్ట్ డీస్పీ , తిరుపతి రూరల్ డీస్పీ , తిరుపతి లోని సర్కిల్ ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్ అమరవీరుల పోలీస్ వారి సేవలను వారి త్యాగాలను విద్యార్థిని విద్యార్థులకు జిల్లా ప్రజలకు గుర్తు చేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు చిల్లీస్ హెూటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేత చిల్లీస్ అంజి హాజరయ్యారు. చిల్లీస్ అంజి పోలీస్ అమరవీరుల గొప్పతనాన్ని వివరించారు. అనంతరం తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి చిల్లీస్ అంజిని శాలువ పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అలాగే తిరుపతి జిల్లా ప్రజల రక్షణలో సైనికునిలా పనిచేస్తున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోలీసులను అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి : ఆర్డీవో

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలని శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఆయన ఓటర్ల జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయడానికి రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఓటర్ల తొలగింపులు, చేర్పులు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా ఒక పోలింగ్ బూతులో రెండు శాతానికి మించి ఓట్లు తొలగించినా... అదేవిధంగా నాలుగు శాతానికి మించి ఓటర్లను చేర్చినా తానే స్వయంగా ఆ పోలింగ్ బూతును పరిశీలిస్తానని రవిశంకర్ రెడ్డి చెప్పారు. ఓటరు జాబితా నుంచి ఓటు తొలగించాలంటే తప్పకుండా మరణ ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఓటు మార్పు చేయాలన్నా సంబంధిత ఓటరు నుంచి అంగీకార పత్రం తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు, తహశీల్దార్లు ద్వారకనాథరెడ్డి, ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నేతలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు పాలన ఘనత సీఎందే : ఎమ్మెల్యే



విశాలాంధ్ర - గూడూరు : గడచిన 75 సంవత్సరాల కాలంలో ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు తెలిపారు. శనివారం గూడూరు పట్టణంలోని చిల్లకూరు శేషమ్మ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రజలందరి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి వైద్యం అవసరమైన వారికి వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కులు కాలరాసి సాధికార యాత్ర చేయడం విడ్డూరం

ఏపీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధ్వజం



విశాలాంధ్ర - గూడూరు : ఎస్సీ,ఎస్టీలకు గత ప్రభుత్వాలు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ఎత్తివేసి వైసీపీ మంత్రులు బడుగు బలహీన వర్గాల సాధికారత సాధించామని సామాజిక సాధికా రత పేరుతో బస్సుయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిశెట్టి ధర్మయ్య ధ్వజమెత్తారు. శనివారం గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం నాయకులు రమణయ్య, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

సాధనవారిపాలెం రోడ్డుకు సీసీఎల్ కాఫీపరిశ్రమ చేయూత

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : సీ ఎస్ ఆర్ ద్వారా.. రూ 15 లక్షలతో మొదటి విడతగా మెటల్ రోడ్డు ఏర్పాటు ఎమ్మెల్యే విజ్ఞప్తి పట్ల స్పందించిన సీసీఎల్ పరిశ్రమ యాజమాన్యం భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభం వరదయ్యపాలెం మండలం సాధనవారి పాళ్యం గ్రామానికి వెళ్ళే మట్టిరోడ్డు ను మొదటి విడతలో మెటల్ రోడ్డుగా నిర్మాణం చేసేందుకు సీసీఎల్ కాఫీ పరిశ్రమ ముందుకొ చ్చింది. సామాజిక బాధ్యత అనే కార్యక్రమం సీ ఎస్ ఆర్ ద్వారా రూ 15 లక్షలు నిధులతో మెటల్ రోడ్డుగా నిర్మాణం చేయనున్న రోడ్డు పనులకు..శనివారం పుదయం గ్రామస్థుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు భూమి పూజ చెసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో.. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర రెడ్డి, కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, జే సీ ఎస్ కన్వీనర్ చిన్న, సింగిల్ విండో చేర్మెన్ హరిబాబురెడ్డి, లక్ష్మణ రెడ్డి,సర్పంచ్ నందయ్య, ఎంపీటీసీ మని,నాయకులు సుబ్రమణ్యం రెడ్డి, చంద్రా రెడ్డి,సుబ్రమణ్యం, శివా యాదవ్, మహీంద్రా,సుధాకర్, బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు



విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం తొండవాడ వద్ద వెలసిన శ్రీ ఆనంద వల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో రుద్ర పాదాల ముక్కోటి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మండలం నుండే కాకుండా చుట్టుపక్కల మండలాలు నుండి వచ్చిన భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సంకీర్తనలు, హరికథాకాలక్షేపం తో భక్తులు పరవశమయ్యారు. ప్రతి యేటా నిర్వహించే రుద్ర పాదాల ముక్కోటికి భిన్నంగా ఈ ఏడాది వినూత్న రీతిలో ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి ఆలయ కమిటీ ఉత్సవాలను నిర్వహిస్తున్నది. మధ్యాహ్నం వందల మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పాక్షిక చంద్ర గ్రహణం కారణంగా మధ్యాహ్నం 4 గంటలకు శ్రీ ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి నంది వాహనం పై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. పాక్షిక చంద్ర గ్రహణం కారణంగా శనివారం సాయంత్రం 6 గంటలకు ఆలయం మూసివేసి తిరిగి ఆదివారం ఉదయం ఆలయ సాంప్రదాయంకా శుద్ధి ఇతరత్రా కార్యక్రమాల అనంతరం ఉదయం ఐదు గంటలకు ఆలయాన్ని దర్శనానికి అనుమతించనున్నట్లు ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వీధి వ్యాపారస్తులకు న్యాయం జరగాలి

చలో కార్పొరేషన్ కార్యాలయాన్ని జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

కమిషనర్‌ని కలుద్దాం -వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుదాం



విశాలాంధ్ర - తిరుపతి కమిషనర్ గతంలో ఇచ్చిన హామీలను అమలు పరచండి -వీధి వ్యాపారస్తుల సామూహిక విజ్ఞాపనఏఐటీయూసీ ఆధ్వర్యంలో గల వీధి వ్యాపారస్తుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ సోమవారం చలో కార్పొరేషన్ కార్యాలయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వీధి వ్యాపారస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ శివ కుమార్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్ రెడ్డిలు తెలియజేశారు.బైరాగి పట్టెడ పద్మావతి పార్కు వద్ద గల నాలుగు దారుల కూడలి వద్ద వీధి వ్యాపారస్తులతో కలిసి గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 వీధి వ్యాపార చట్టాన్ని పార్లమెంటు ఆమోదించినా తిరుపతిలో వీధి వ్యాపారస్తులకు న్యాయం జరగటం లేదని అనేక ఏఐటియుసి పోరాటాల సందర్భంగా కమిషనర్ హామీలు ఇచ్చిన అవి కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని వీధి వ్యాపారస్తుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అక్టోబర్ 30వ తేదీ సోమవారం వీధి వ్యాపారస్తుల సామూహిక విజ్ఞాపన కార్యక్రమానికి ఏఐటియుసి శ్రీకారం చుట్టిందని అందులో భాగంగా వ్యాపారస్తులందరికీ సర్వే పూర్తి చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని అదేవిధంగా తిరుపతి కార్పొరేషన్ కార్యాలయ అధికారులు కార్పొరేషన్ పరిధి.లో ఐదు వేల మందికి పైగా వీధి వ్యాపారం చేసుకుంటున్న వారు ఉన్నారని ప్రకటించారని వారందరి దగ్గర కాంట్రాక్టర్ గేట్ వసూళ్లు చేస్తున్నారని (గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ తీసుకున్న నిర్ణయం) అందువల్ల వ్యాపారస్తులు రోజుకు లక్ష రూపాయలు చెల్లిస్తున్నారని వీటిని పూర్తిగా రద్దు చేయాలని, అందుకు కమిషనర్ చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్ పరిధిలో షాపింగ్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి వ్యాపారస్తులకు ఇవ్వాలని, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయా లని. బ్యాంకు నుండి రుణాలు విరివిగా వ్యాపారస్తులకు ఇచ్చేందుకు అధికా రులు చర్యలు తీసుకోవాలని, పోలీస్ ట్రాఫిక్ పోలీస్ కార్పొరేషన్ అధికారుల నుండి వీధి వ్యాపారస్తులకు రక్షణ కల్పించాలని పై డిమాండ్ల సాధన కోసం తిరుపతి నగర పరిధిలో ఉన్న వీధి వ్యాపారస్తులు అందరూ సోమవారం కార్పొరేషన్ కార్యాలయానికి కదలి రావాలి అని వారు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుట్టా మహేంద్ర,వీధి వ్యాపారుల సంఘం నగర కార్యదర్శి యం. శ్రీనివా సులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, కోశాధికారి సరిత, విజయ్ ,రామ్మూర్తి,ఎంచలమ్మ, కాంచనమ్మ, రమణ,అహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.